మందుల కొరత రానీయొద్దు

- కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట, డిసెంబర్ 19 : దవాఖానలో మందుల కొరత లేకుండా చూడాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా దవాఖానను సందర్శించి పలు వార్డుల ను పరిశీలించారు. ఆర్థోపెడిక్, ఆరోగ్య మహి ళ, ఆరోగ్యశ్రీ సర్జికల్ వార్డులను సందర్శించా రు. జనరల్ వార్డు, ఫార్మసీ స్టోర్, వ్యాక్సినేషన్ రూం, సర్జికల్ స్టోర్, మెటర్నిటీ, పీపీ యూని ట్, క్యాజువాలిటీ, ఐసీయూలను తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. దవాఖానలో ఎంత మంది ల్యాబ్ టెక్నిషియన్లు పనిచేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రోగులకు గుడ్లు, పా లు సకాలంలో అందుతున్నాయో లేదో ఆరా తీశారు. అనంతరం చిన్నపిల్లల దవాఖానను సందర్శించి ఓపీ వార్డులు, డయాలసిస్, ఐసీ యూ విభాగాలను పరిశీలించారు. దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట : వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ శ్రీహర్ష

సకాలంలో అందించాలి

నారాయణపేట టౌన్, డిసెంబర్ 19 : రైస్ మిల్లర్లు సీఎంఆర్ బియ్యాన్ని సకాలంలో అందజేయాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. మంగళవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో రైస్‌మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేర కు రైస్‌మిల్లర్లు నడుచుకోవాలన్నారు. సీఎంఆ ర్ బియ్యం సకాలంలో చెల్లించనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తదితరు లు పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి..

వైద్య కళాశాల నిర్మాణ పనులను మార్చిలోగా పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం అప్పంపల్లి శివారులో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల నిర్మాణ ప నులను తనిఖీ చేశారు. అవసరమైతే ఎక్కువ మంది కార్మికులను తీసుకొని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర : విద్యార్థులతో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర, డిసెంబర్ 19 : ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లక్ష్మీపల్లి ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు విద్యార్థులకు, ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాల తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు ఎమ్మెల్యే రాగి జావను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధికి అత్యధిక ప్రధాన్యత ఇస్తుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగేంద్రమ్మ, వెంకటేశ్వర్లు, అశ్విని చంద్రశేఖర్, బాసీత్ పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి కృషి చేయాలి

- నారాయణపేట ఎమ్మెల్యే పర్నికారెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్నికారెడ్డి

నారాయణపేట, డిసెంబర్ 19 : ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి పట్టణాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పర్నికారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అనసూయ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కౌన్సిలర్లు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను విన్నవించారు. పారిశుధ్య పనులు సరిగా చేపట్టడం లేదని, సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయడం లేదని కౌన్సిలర్లు అనూష, రమేశ్, మేఘా తెలిపారు. భగీరథ నీరు సరిగా రావడం లేదని, పైప్‌లైన్ పనులు ఇంకా పూర్తి చేయలేదని పలువురు కౌన్సిలర్లు సభదృష్టికి తెచ్చారు. 21వ వార్డులో సామూహిక మరుగుదొడ్లకు నీటి వసతి లేక మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కౌన్సిలర్ రాఘవేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో చాలా వరకు పురాతనమైన ఇండ్లు ఉండగా, వాటికి మ్యూటేషన్ అయ్యేలా చూడాలని కౌన్సిలర్ సత్యరఘుపాల్ అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పర్నికారెడ్డి మాట్లాడుతూ పారిశుధ్యంపై ఫిర్యాదులు రాకూడదని, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వార్డులకు మంజూరైన నిధు లు, చేపట్టిన అభివృద్ధి పనుల నివేదికలను సిద్ధం చేసి అందించాలన్నారు. త్వరలోనే కౌన్సిలర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సునీత, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకల పంపిణీ..

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు, డిసెంబర్ 19 : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని చర్చి పాస్టర్లకు క్రిస్మస్ కానుకలను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త మధుసూదన్‌కుమార్, అర్చకులు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరాజు, పర్యవేక్షకులు నిత్యానందచారి, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి, అర్చకులు నరసింహయ్యచారి, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితేనే ఉజ్వల భవిష్యత్

మక్తల్ టౌన్, డిసెంబర్ 19 : విద్యార్థులు పట్టుదలతో ఉన్న త లక్ష్యాలను సాధించాలని పట్టణ రెండో ఎస్సై ఆచారి అన్నారు. మంగళవారం మండలంలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూఢ నమ్మకాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, సైబర్ నేరాలు, సెల్‌ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, మహిళల వేధింపులు, లీడర్‌షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు గురువులు, తల్లిదండ్రులపై గౌరవంతో మెలిగి వారి సూచనలతో ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. క్రమశిక్షణతో నడుచుకోవాలని సూచించారు. మహిళల్ని, బాలికలు, యువతులను వేధిస్తే టోల్‌ఫ్రీ 1930, 100 నెంబర్లకు డయల్ చేసి పోలీసులకు సమాచారం అం దించాలని తెలిపారు. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాబృం దం సభ్యులు సురేందర్‌గౌడ్, శేఖర్, లింగన్న కల్యాణి పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 19 : అధికారులు శాఖల వారీగా పూర్తిస్థాయి నివేదికలను అందించాలని కలెక్టర్ రవినాయక్ ఆదేశించారు. మంగళవారం ఐడీవోసీలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పింఛన్ పొందుతూ చనిపోయిన కేసులకు సంబంధించి వెంటనే డెత్ సర్టిఫికెట్ తెప్పించి జీవి త భాగస్వామికి పింఛన్ ఇచ్చేలా చూడాలన్నా రు. ఈ విషయంలో జెడ్పీసీఈవో అన్ని మండలాల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు సైతం ఈ విషయంలో చొరవ చూపాలన్నారు. గిరివికాసం కింద మంజూరు చేసిన బోర్లకు మోటర్లు బిగించి వారికి ఉపయోగపడేలా చూ డాలని ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రీ మెట్రిక్ విద్యార్థులందరికీ సకాలంలో ఉపకార వేతనాలు అందేలా ప్రత్యేకాధికారులు, సంక్షేమ, విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో విద్యుత్ బిల్లులను నిర్దేశించిన సమయంలో చెల్లించేందుకు సంబంధిత అధికారులు సకాలంలో బిల్లులను జనరేట్ చేసి పంచాయతీ అధికారికి పంపాలన్నారు. డీపీవో బిల్లులన్నింటినీ సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణంలో భాగంగా జిల్లాలో మొత్తం 147 గ్రామపంచాయతీ భవనాలు పురగతిలో ఉండగా, 43 పూర్తయినట్లు వివరించారు. సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో పనులపై సమీక్ష నిర్వహించి పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు ఆన్‌లైన్ నమోదు జాప్యం లేకుండా చూడాలన్నారు. పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 51,655 మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, డీఆర్‌వో రవికుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ టౌన్, డిసెంబర్ 19 : ఈనెల 24వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మక్తల్ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ పురపాలక సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ పావని అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశ ఎజెండా అంశాలను చైర్‌పర్సన్ పావని సభ్యుల ముందు ఉంచేందుకు ప్రయత్నించగా, 8వ వార్డు కౌన్సిలర్ ప్రసన్న ఎజెండా అంశాలను కౌన్సిల్ సభ్యులకు తెలుపకుండా ఎలా తయారు చేస్తారని, సమావేశం నిర్వహిస్తున్నట్లు ఒకరోజు ముందు కూడా సభ్యులకు తెలియజేయకుంటే ఎలాగని ప్రశ్నించారు. ఇందుకు చైర్‌పర్సన్ పావని సమాధానమిస్తూ అసెంబ్లీ ఎన్నికల కారణంగా నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో మూడు నెలల కిందటి నుంచి సమావేశాలు నిర్వహించలేదని, ఈనెల 24వ తేదీ నుంచి పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అత్యవసరంగా 11అంశాలతో కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11 అంశాలను సభలో ప్రస్తావించగా, 10 అంశాలు ఆమోదం పొంది ఒక అంశం ఆమోదం పొందలేదు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్తల్ ప్రాంతానికి ఎం తో ప్రసిద్ధిగాంచిన ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు కనుల పండువగా నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని కమిషనర్ బలరాంనాయక్‌కు సూచించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అఖిల, కమిషనర్ బలరాంనాయక్, ఏఈ నాగశివ, కౌన్సిలర్లు ప్రసన్న, కౌసల్య, సత్యనారాయణ, నర్సింహులు, మొ గులప్ప, రాములు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎజెండా అంశాలపై నిలదీస్తున్న కౌన్సిలర్ ప్రసన్న

బస్సు ఢీకొని వృద్ధురాలి మృతి

ధన్వాడ, డిసెంబర్ 19 : మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన జయనాబీ(80)ని బస్సు ఢీకొట్టడంతో మృతిచెందినట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం సోమవారం రాత్రి 10గంటల సమయంలో మండల కేంద్రంలో పెట్రోల్‌బంక్ సమీపంలో రోడ్డు దాటుతున్న జయనాబీని మహబూబ్‌నగర్ నుంచి నారాయణపేట వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో అక్కడిక్కడే మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నారాయణపేట దవాఖాన తరలించారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

మిడ్జిల్, డిసెంబర్ 19 : కారు ట్రాక్టర్‌ను ఢీకొన్నడంతో పలువురికి గాయాలైన ఘటన మండల కేంద్రంలో చోటుచేకున్నది. ఎస్సై శివనాగేశ్వర్ కథనం మేరకు ఉర్కొండ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ ధాన్యం లోడుతో జడ్చర్ల వైపు వెళ్తుండగా జడ్చర్ల నుంచి బాలానగర్ మండలం ఉడిత్యాల గ్రామానికి చెందిన రమేశ్ కుటుంబ సభ్యులతో కలిసి కారులో ఉర్కొండపేట ఆలయానికి వెళ్తుండగా మిడ్జిల్‌లో ప్రధాన రహదారిపై ఎదురు ఎదురుగా ట్రాక్టర్, కారు ఢీకొన్నాయి. దీంతో కారులో ఉన్న రమేశ్ భార్య మాధవి, ఇద్దరు చిన్నారులు స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో కారులో ఉన్న బెలున్స్ తెర్చుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. గాయపడ్డవారిని 108లో జడ్చర్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై తెలిపారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

జడ్చర్లటౌన్, డిసెంబర్19 : జడ్చర్ల మండలంలోని కిష్టంపల్లి గ్రామ శివారులో జరిగి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లక్ష్మయ్య (54) మృతిచెందినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు మండలంలోని బూర్గుపల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్య ఈనెల 16న జడ్చర్ల నుంచి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా కిష్టంపల్లి గ్రామ శివారులో వాహనం అదుపుతప్పి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లక్ష్మయ్య సికింద్రాబాద్ గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మంగళవారం మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిందితుడి అరెస్టు

జడ్చర్లటౌన్, డిసెంబర్19 : ఓ మైనర్ బాలికను వేధింపులకు పాల్పడిన కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన శివకుమార్ కొన్ని రోజులుగా పట్టణంలోని ఓ కాలనీలో నివాసముంటున్న మైనర్‌బాలికను వేధిస్తున్నాడు. ఈ క్రమంలో బాధితురాలి ఫిర్యాదు మేరకు జడ్చర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలంటూ రాస్తారోకో

భూత్పూర్ చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న ఆటోడ్రైవర్లు

భూత్పూర్, డిసెంబర్ 19 : రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ప్రజావ్యతిరేక విధానాలతో ఆటో డ్రైవర్ల కుటుంబా లు వీధిన పడ్డాయని పట్టణ కేంద్రంలోని చౌరస్తాలో ఆటో డ్రైవర్లు రాస్తారోకో చేపట్టారు. మంగళవారం ఆ టో డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షు డు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం ఆ టో డ్రైవర్ల కుటుంబాలకు ప్రతి నెల రూ.20వే లు చెల్లించి ఫ్రీ బస్సులను నడుపుకోవాలని ఆ యన కోరారు. ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభు త్వం పరిష్కరించకపోతే రాష్ట్రస్థాయిలో ఆందోళన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని హె చ్చరించారు. అనంతరం పోలీసులు వచ్చి రా స్తారోకోను విరమింపజేశారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు శ్రీనివాసు లు, యాదయ్య, రాములు, గౌస్ పాల్గొన్నారు.

స్వచ్ఛతపై దృష్టి సారించాలి

మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబర్ 19 : స్వచ్ఛతపై దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో మార్నింగ్ వాక్ నిర్వహించి పారిశుధ్య పనులను పరిశీలించారు. క్లాక్‌టవర్, మార్కెట్, హనుమన్‌పుర, రాజేంద్రనగర్‌లో తడి, పొడి చెత్త సేకరణ వాహనాల తనిఖీ, జంక్షన్లు, కోయిలకొండ ఎక్స్‌రోడ్డులో గల డంపింగ్‌యార్డ్‌లో డ్రై-రీసోర్స్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ, పారిశుధ్య పనులు పక్కగా నిర్వహించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. పురపాలికకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉండాలన్నారు. పట్టణ ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఎంఈ బస్వరాజ్, డీఈ బెంజిమెన్, ఏఈ పృథ్వీ, పారిశుధ్య విభాగ అధికారులు వాణికుమారి, గురులింగం, హెల్త్ అసిస్టెంట్ వజ్రకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో జింకపిల్ల మృతి

మహ్మదాబాద్, డిసెంబర్ 19 : కుక్కల దాడిలో జింకపిల్ల మృతిచెందిన ఘ టన మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల వెనకాల చోటుచేసుకున్నది. స్థానికులు కథనం ప్రకారం.. మంగళవారం మ ధ్యాహ్న సమయంలో కస్తూర్బాగాంధీ పాఠశాల వెనకాల జింకపిల్లను చంపి కుక్కలు తింటుండగా స్థానికులు చూసి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. జింక జాతికి చెందిన చౌవ్‌సింగ్ జంతువుగా అటవీశాఖ అధికారి తాజుద్దీన్ తెలిపా రు. పంచనామా చేసి బుధవారం పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉత్సాహంగా యువజన ఉత్సవాలు

నారాయణపేట టౌన్, డిసెంబర్ 19 : విద్యార్థులు చదువుతోపా టు కళారంగంలోనూ రాణించాలని జెడ్పీ చైర్‌పర్సన్ వనజాగౌడ్, ఎమ్మెల్యే పర్నికారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో జిల్లా స్థాయి యు వజన ఉత్సవాల్లో భాగంగా యు వజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో యువ కళాకారుల ఎం పికలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్‌పర్సన్ వనజాగౌడ్ హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక కళ దాగి ఉంటుందని, వెలికితీసేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే పర్నికారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని విద్యాపరంగానే కాకుండా క్రీడారంగంలోనూ ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సలీం, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నర్సింహులు, బాలకేంద్రం సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి, పీఈటీలు పర్వీన్‌బేగం, అనంతసేన, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ వనజాగౌడ్

సమసమాజ స్థాపనకు పాటుపడాలి

మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబర్ 19 : స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో దేశాభివృద్ధి కోసం పాటుపడాలని ముస్లిం సంఘాల ప్రతినిధులు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ముస్లిం లీడర్స్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ మోసిన్‌ఖాన్ ఆధ్వర్యంలో సమరయోధులు, రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖ్‌ఉల్లాఖాన్ అమరత్వం యాదిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం రాంప్రసాద్‌బిస్మిల్, అష్ఫాఖ్‌ఉల్లాఖాన్ త్యాగాన్ని మరవకూడదన్నారు. చరిత్రను తెలుసుకోవాలని, వర్గీకరించడం సరికాదన్నారు. దేశంలో చావులు, పేదరికం, నిరుద్యోగ సమస్యలు వేదిస్తుంటే, మత రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు మోసిన్‌ఖాన్, అబ్దుల్‌హాదీ, జాకీర్‌అడ్వకేట్, రఫీక్‌పటేల్, మహ్మద్‌జకీ, తఖీహుస్సేన్, అహ్మద్‌సనా, షేక్ అబ్దుల్లా, హపీజ్ ఇద్రీస్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

నారాయణపేట, డిసెంబర్ 19 : వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే పర్నికారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సీవీఆర్ బంగ్లాలో ఇండియన్ మెడికల్ అసోషియేషన్, పేట డాక్టర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పర్నికారెడ్డిని పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని జిల్లా దవాఖానను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి అన్ని రకాల వైద్య సేవలు ఇక్కడే అందేలా చర్యలు చేపడతానన్నారు. కార్యక్రమంలో డీఐవో శైలజ, ఐఎంఏ అధ్యక్షుడు మల్లికార్జున్, కార్యదర్శి మోహన్, కోశాధికారి గీత, డాక్టర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు విశ్వనాథ్, కార్తీక్, మదన్‌మోహన్‌రెడ్డి, పద్మకళ పాల్గొన్నారు.

ప్రమాదాలను నివారించాలి

కృష్ణ, డిసెంబర్ 19 : మండలంలోని గుడెబల్లూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని టైరోడ్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం నిరసన తెలిపారు. వాహనాలు స్పీడ్‌గా వెళ్తుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు స్పందించి వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిందప్ప, కర్రెప్ప, వెంకటేశ్ పాల్గొన్నారు.

రిజర్వేషన్ కల్పించాలి

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 19 : మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని మంగళవారం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టి మాదిగలు, ఉపకులాలకు న్యాయం చేయాలని బీజేపీ ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాందాస్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ రవి, అశోక్, సురేశ్, ఉపేందర్, కృష్ణ ఉన్నారు.

ఎస్సెస్సీ జీడీ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

మరికల్, డిసెంబర్ 19 : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎస్సెస్సీ జీడీ ఉద్యోగాల కోసం రాంకీ, పురావస్తు క్రియేటీవ్ సంయుక్త ఆధ్వర్యంలో మూడు నెలలపాటు నిరుద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సూర్యచంద్ర ఫౌండేషన్ చైర్మన్ సూర్యమోహన్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. శిక్షణకు ఆర్హత సాధించేందుకై ఈనెల 23వ తేదీన ప్రవేశపరీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల నిరుద్యోగులు ఈనెల 21వ తేదీ రాత్రి 8గంటల వరకు https//tinyurt.com/3ydrc49barg వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రాలు హైదరాబాద్, వనపర్తి, నారాయణపేట (మరికల్)తోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూర్‌లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఎంపీపీపై అవిశ్వాసం

మిడ్జిల్, డిసెంబర్ 19 : మిడ్జిల్ మండల ఎంపీపీ సుదర్శన్, వైస్ ఎంపీపీ తిరుపతమ్మపై అవిశ్వాస తీర్మానం చేశారు. మండలంలోని 9 మంది ఎంపీటీసీలకు ఆరుమంది ఎంపీటీసీలు అవిశ్వాసం ప్రకటించారు. దీంతో అవిశ్వాసవ తీర్మానం ఆమోదిస్తూ స్థానిక ఎంపీటీసీలకు నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీవో సాయిలక్ష్మి తెలిపారు. వచ్చే నెల జనవరి 4న అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ ఉంటుందని పేర్కొన్నారు.

ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు

బాలానగర్, డిసెంబర్ 19 : మండలంలోని గౌతాపూర్‌లో విజయ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు హరిబాలానందాసు స్వామి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 22న వైకుంఠ ద్వారా దర్శనం, కళాభిషేకం, హోమం, అన్నప్రసా